Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 13 ] AMARAVATI, THURSDAY, 15th SEPTEMBER, 2022.

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 15th September, 2022.

### L. A. Bill No. 13 of 2022

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH ROAD DEVELOPMENT CORPORATION ACT, 1998.**

Be it enacted by the legislature of the State of Andhra Pradesh in the Seventy Third Year of Republic of India as follows, -

**1.** (1) This Act may be called the Andhra Pradesh Road Development Corporation (Amendment) Act, 2022. Short title and commencement.

(2) It shall come into force on such date as the Government may, by notification in the Official Gazette, appoint.

**2.** In the Andhra Pradesh Road Development Corporation Act, 1998, in section 4,- Amendment of section 4.

(1) In clause (h) of sub-section (1), for the words "Two other members", the words "Sixteen other members" shall be substituted. Act No. 1 of 1998.

(2) In sub-section (2), for the words "one year", the words "two years" shall be substituted.

## STATEMENT OF OBJECTS AND REASONS

Government policy is to appoint full time body for focused approach on the developmental activities of the Andhra Pradesh Road Development Corporation (APRDC). Accordingly, the full time Chairman has been nominated to APRDC in place of practice of Minister (R&B), Ex-Officio Chairman to APRDC by amending the Andhra Pradesh Road Development Corporation Act, 1998 (Act No.1 of 1998) through the Andhra Pradesh Road Development Corporation (Amendment) Act, 2021 (Act No.23 of 2021). In order to improve the efficiency and to impart more responsibility and accountability, the Government have taken a decision to nominate 16 other members from officials or non-officials to APRDC for a period of two years in place of the existing two other members from officials/non officials.

"This Bill seeks to give effect to the above decision.

**DADISETTI RAMALINGESWARA RAO,**
MINISTER FOR ROADS & BUILDINGS.

## FINANCIAL MEMORANDUM

1. The Proposal include:

   i. Provision to amend Clauses (h) of sub.-section (1) of section 4 of the Andhra Pradesh Road Development Corporation Act No.I of 1998 to appoint sixteen other members in place of two other members to be-nominated by the Government from officials or non-officials

   ii. Provision to amend Sub-section (2) of Section 4 of APRDC Act No.I of 1998 to modify the terms of office of nominated members for a period of two years in place of one year unless terminated earlier by the Government.

2. There will not be any burden on the exchequer of the Government due to the above amendments to APRDC. Act, 1998 (Act No.I of 1998). The remuneration and allowances will be paid by APRDC.

**DADISETTI RAMALINGESWARA RAO,**
MINISTER FOR ROADS & BUILDINGS.

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clause1 (2) of the Bill authorize the Government to issue notifications in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act.

As such notifications issued, which are intended to cover matters mostly of procedural in capture are to be laid on the Table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provisions of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**DADISETTI RAMALINGESWARA RAO,**
MINISTER FOR ROADS & BUILDINGS.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Road Development Corporation (Amendment) Bill, 2022, after It is passed by the Legislature of the State, may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**DADISETTI RAMALINGESWARA RAO,**
MINISTER FOR ROADS & BUILDINGS.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

**ఆంధ్రప్రదేశ్ బిల్లులు**

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ**

**ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో**

**2022, మార్చి నెల, 15వ తేదీన ప్రవేశపెట్టబడినది.**

**2022లోని 13వ శాసనసభ బిల్లు**

ఆంధ్రప్రదేశ్ రహదారి అభివృద్ధి కార్పొరేషన్ చట్టము, 1998ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.

భారత ప్రజారాజ్యపు డెబ్బై మూడవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ రహదారి అభివృద్ధి కార్పొరేషన్ (సవరణ) చట్టము, 2022 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది ప్రభుత్వము అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

2. ఆంధ్రప్రదేశ్ రహదారి అభివృద్ధి కార్పొరేషన్ చట్టము, 1998లోని 4వ పరిచ్ఛేదములో,- 4వ పరిచ్ఛేదమునకు సవరణ. 1998లోని 1వ చట్టము.

(1) ఉప-పరిచ్ఛేదము (1)లోని ఖండము (హెచ్)లో "ఇద్దరు ఇతర సభ్యులు" అను పదములకు బదులుగా "పదహారు మంది ఇతర సభ్యులు" అను పదములను ఉంచవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (2)లో "ఒక సంవత్సరము" అను పదములకు బదులుగా "రెండు సంవత్సరములు" అను పదములను ఉంచవలెను.

## ఉద్దేశాలు – కారణాలు

ఆంధ్రప్రదేశ్ రహదారి అభివృద్ధి కార్పొరేషన్ (ఏపిఆర్‌డిసి) యొక్క అభివృద్ధి కార్యకలాపాలపై దృష్టిని సారించేందుకు పూర్తికాలిక కార్యవర్గమును నామనిర్దేశము చేయడము ప్రభుత్వ విధానముగా ఉన్నది. తదనుసారముగా, ఆంధ్రప్రదేశ్ రహదారి అభివృద్ధి కార్పొరేషన్ (సవరణ) చట్టము, 2021 (2021లోని 23వ చట్టము) ద్వారా ఆంధ్రప్రదేశ్ రహదారి అభివృద్ధి కార్పొరేషన్ చట్టము, 1998 (1998లోని 1వ చట్టము)ను సవరించుట ద్వారా ఏపిఆర్‌డిసికి ఆనవాయితీగా పదవీరీత్యా ఛైర్మనుగా ఉన్న రహదారులు మరియు భవనముల శాఖ మంత్రి స్థానములో ఏపిఆర్‌డిసికు పూర్తికాలిక ఛైర్మనును నియమించడము జరిగింది. నైపుణ్యమును మెరుగుపరచడానికి మరియు మరింత బాధ్యతను మరియు జవాబుదారీతనమును కలిగించడానికిగాను ప్రభుత్వము అధికారులు/అనధికారుల నుండి ప్రస్తుతమున్న ఇద్దరు ఇతర సభ్యులకు బదులుగా ఏపిఆర్‌డిసికు అధికారులు లేదా అనధికారుల నుండి రెండు సంవత్సరముల కాలావధికి 16 మంది ఇతర సభ్యులను నామనిర్దేశము చేయుటకు నిర్ణయము తీసుకున్నది.

ఈ బిల్లు పై నిర్ణయమును అమలుపరచుటకు ఉద్దేశిస్తున్నది.

దాడిశెట్టి రామలింగేశ్వరరావు
రహదారులు మరియు భవనముల శాఖ మంత్రి.

## ఆర్థిక వివరణ

1. ప్రతిపాదనలో ఈ క్రిందివి చేరియున్నాయి.

   i. అధికారులు లేదా అనధికారుల నుండి ప్రభుత్వముచే నామనిర్దేశము చేయబడునట్టి ఇద్దరు ఇతర సభ్యులకు బదులుగా పదహారు మంది ఇతర సభ్యులని నియమించుటకై ఆంధ్రప్రదేశ్ రహదారుల అభివృద్ధి కార్పొరేషను చట్టము నెం. 1/1998లోని 4వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లో ఖండము (హెచ్)ను సవరించుటకు నిబంధన.

   ii. ఇంతకు పూర్వము ప్రభుత్వముచే తొలగించబడిననే తప్ప ఒక సంవత్సరమునకు బదులుగా రెండు సంవత్సరముల కాలావధి పాటు నామనిర్దేశిత సభ్యుల పదవీ కాలములను మార్పు చేయుటకై ఏపిఆర్‌డిసి చట్టము నెం. 1/1998లోని 4వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2)ను సవరించుటకు నిబంధన.

2. ఏపిఆర్‌డిసి చట్టము, 1998 (1998లోని 1వ చట్టము)నకు చేయు పై సవరణల కారణముగా ప్రభుత్వ ఖజానాపై ఎటువంటి భారము ఉండబోదు. ప్రతిమూల్యము మరియు బత్తెములు ఏపిఆర్‌డిసిచే చెల్లించబడును.

దాడిశెట్టి రామలింగేశ్వరరావు

రహదారులు మరియు భవనముల శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండము 1 (2)లో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచనలు జారీచేయుటకు మరియు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమునిస్తున్నది.

ఆ విధంగా జారీచేయబడినట్టి అధిసూచనలు చాలావరకు ప్రక్రియాపరమైన విషయాలకు ఉద్దేశించినవే. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినవి.

దాడిశెట్టి రామలింగేశ్వరరావు
రహదారులు మరియు భవనముల శాఖ మంత్రి.

<u>ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.</u>

ఆంధ్రప్రదేశ్ రహదారి అభివృద్ధి కార్పొరేషన్ (సవరణ) బిల్లు, 2022ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

దాడిశెట్టి రామలింగేశ్వరరావు
రహదారులు మరియు భవనముల శాఖ మంత్రి.

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.